www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 19 ఆగస్టు 2023
5
కాకినాడ



అరుదైన సించు చేపలు లభ్యం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

అరుదైన సించు చేపలు ఉప్పాడ మత్స్యకారులకు చిక్కడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. 1990లో ఉప్పాడ పరిసర ప్రాంతాల్లో లభ్యమైన సించు చేపలు గత మూడు రోజుల నుండి లభ్యం కావడంతో మత్స్యకారుల ఆనంద పడ్డారు. సముద్రం లోపల ఉన్న చెట్లు, తుప్పల మధ్య ఉండే సించు చేపలు ఒక్కసారిగా ఉప్పాడ ప్రాంతంలో చేజిక్కుతున్నాయి. సించు చేప సంధువ రూపంలో పోలి ఉంటుంది. ఈ చేపలు అధిక శాతం ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు జరుగుతాయి. సించు చేపలు అధిక స్థాయిలో మత్స్యకారులకు చిక్కడంతో అమీనాబాద్ సమీపం వద్ద ఉన్న రేవు ఇతర రాష్ట్రాల వాహనాలు, మత్స్యకారులతో కిటకిటలాడుతున్నాయి.

జీతాలు నిల్.. ఇబ్బందులు ఫుల్..

- 1800 మంది ఉపాధ్యాయులకు అందని జీతాలు
- బదిలీ అయినవారికి రెండు నెలల బకాయిలు
- బిల్లుల అప్‌లోడ్‌కు ముగిసిన గడువు
- వచ్చే నెల జీతాలు కూడా కష్టమే



విద్యా శాఖ కార్యాలయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పాఠశాల విద్యా శాఖ, ఆర్థిక శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ఉమ్మడి జిల్లాలో సుమారు 1,800 మంది ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపుపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. జూన్, జులై నెలలో జీతాలు ఇప్పటికీ అందని పరిస్థితి నెలకొంది. జీతాలకు సంబంధించి సప్లిమెంటరీ బిల్లులు అప్‌లోడ్‌కు కూడా గడువు ముగియడంతో ఈ నెల కూడా జీతం వచ్చే అవకాశం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. బిల్లుల అప్‌లోడుకు మళ్లీ వచ్చే నెల ఆరో తేదీ వరకు ఆగాల్సిందేనని చెబుతున్నారు. ఈ ఏడాది జూన్లో ఉపాధ్యాయుల బదిలీలు చేప ట్టారు. అదే సమయంలో కొందరికి పదోన్నతులు ఇచ్చి బదిలీ చేశారు. అంతకుముందు ముందు విద్యార్థి, ఉపాధ్యాయుల నిష్పత్తి మేరకు పిల్లల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల్లో పోస్టులు రద్దు చేసి ఎక్కువ మంది పిల్లలున్న చోటకు (హేతుబద్ధీకరణ) బదలాయించారు. ఈ విషయాన్ని ట్రెజరీకి విద్యా శాఖ తెలియపరచాలి. ఆర్థిక శాఖ అనుమతి కూడా తీసుకోవాలి. ఈ విషయాన్ని ట్రెజరీ అధికారులు జూన్ మూడో వారంలోనే చెప్పినా పాఠశాల విద్యా శాఖ పట్టించుకోలేదు. దీంతో ఆ నెల బిల్లులు అప్‌లోడ్ సాధ్యం కాలేదు. కాగా జూలై ఆరు నుంచి పదో తేదీ మధ్యన సప్లిమెంటరీ బిల్లులు పెట్టే సమయానికి కూడా ఆర్థిక శాఖ నుంచి అనుమతి రాలేదు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు పోరాటం చేయగా ఈ నెల పదో తేదీన ఆర్థిక శాఖ అనుమతి లభించిందంటూ పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధికారులు ఖజానా శాఖ డైరెక్టర్‌కు తెలిపారు. కొన్నిచోట్ల సబ్ ట్రెజరీ అధికారులు వెంటనే సప్లిమెంటరీ బిల్లులు అప్లోడ్ చేశారు. కానీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈ ప్రక్రియ పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో బదిలీ అయిన, పదోన్నతి పొందిన, హైస్కూల్ ప్లస్ పీజీటీలుగా వెళ్లిన సుమారు 1,800 మంది ఉపాధ్యాయులకు ఇంతవరకు జీతాలు అందలేదు. వీరందరికీ పెండింగ్‌లో ఉన్న జూన్, జూలై నెలల జీతాలు అక్టోబరు తొలివారంలోనే జీతాలు వస్తాయని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి.



ధర్నా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

పని భారంపై హెల్త్ సెక్రెటరీల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

పని భారం తగ్గించాలని ఎపి యునైటెడ్ విలేజ్ అండ్ వార్డు హెల్త్ సెక్రెటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. మూడేళ్లు సర్వీస్ పూర్తిచేసిన హెల్త్ సెక్రెటరీలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 80 రకాల మొబైల్స్ యాప్స్ పని భారాన్ని తగ్గించాలని, క్షేత్రస్థాయి ఎఎన్ఎంలకు బయోమెట్రిక్ హాజరు నుంచి మినహాయించాలని, 3 వేల జనాభాకు ఒక ఎఎన్ఎంను నియమించాలని, అధికారులు వేసే సమావేశాలు సమన్వయంతో డ్యూటీ సమయంలో వేయాలని, ట్రాన్స్‌ఫర్స్ ఇవ్వాలని కోరుతూ చేపట్టిన ఈ ధర్నా శిబిరాన్ని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రత్నరాజు ప్రారంభించారు. ధర్నా అనంతరం జెసికి వినతిపత్రం అందించారు. ఈ ధర్నాల్లో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, జిల్లా కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, హెల్త్ సెక్రెటరీ రాష్ట్ర కార్యదర్శి ప్రభారాణి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ సెక్రటరీలకు 2022 పిఆర్‌సి ప్రకారం రెగ్యులర్ ఎఎన్ఎంతో సమానంగా వేతనాలు, లీవులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు 80 రకాల యాప్‌లలో డేటాను అప్లోడ్ చేయాల్సి వస్తుందని, ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్లు నాణ్యత లేక ఇబ్బందులు ఎదురవుతుంటే అధికారులు మాత్రం ఎఎన్ఎంలను బాధ్యులను చేస్తూ మెమోలు ఇస్తున్నారని విమర్శించారు. తక్షణం యాప్‌ల పనిభారాన్ని తగ్గించి నాణ్యమైన ట్యాబ్లను ఇవ్వాలని కోరారు. సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు మూడేళ్లు సర్వీస్ దాటిన వారిని గ్రేడ్ 3 నుంచి మెరిట్ ప్రాతిపదికన ప్రమోట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.వరలక్ష్మి, జ్యోతి, రాణి, చీకట్ల శ్రీనివాస్, స్వామి, ఎండి. ఇబ్రహీం, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి, 108 ఉద్యోగుల నేతలు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రాజు పాల్గొన్నారు.

మోసం దగా చంద్రబాబు నైజం : మంత్రి

ప్రజాశక్తి -కోటనందూరు

మోసం దగా చంద్రబాబు నైజం అని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. శుక్రవారం తుని పట్టణంలో సాయి వేదికలో జెసిఎస్ నమోదు శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిఎం వైఎస్.జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో దేశంలోనే విద్య, ఆరోగ్యం, తలసరి ఆదాయాల్లో అగ్రస్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అథోగతి పాలయిందన్నారు. ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని ఆయన అనుచర గణానికే ప్రజాధనాన్ని దోచి పెట్టారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం నవరత్నాలతో సంక్షేమ ఫలాలను అర్హులైన వారందరికీ రాజకీయ పార్టీలు అతీతముగా ప్రజలకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దని చెప్పారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న యనమల రామకృష్ణుడు నియోజకవర్గం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. తుని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ తాను అభివృద్ధి చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తుని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఏలూరు సుధారాణి బాలు, పోతల సూర్యమణి, లగుడు శ్రీనివాస్, లాలం బాబ్జి, జగటాల వీరబాబు, చింతకాయల చినబాబు, జిగటాలకోట సత్తిబాబు, పోతల లక్ష్మణ్, సోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, షేక్ ఖాజా, రేలంగి రమణ గౌడ్, గారా శ్రీను, బోడపాటి శ్రీను, కృపానందం పాల్గొన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి రాజా

మున్సిపల్ సిబ్బంది తీరుపై కమిషనర్ అసహనం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు శుక్రవారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. మూడో సర్కిల్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతంలో పారిశుధ్య పనుల నిర్వహణా తీరును పర్యవేక్షించారు. తడి పొడి చెత్త, ఇంటింటికి చెత్త సేకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శాంతి నగర్‌లోని ఖాళీ స్థలంలో చెత్త పేరుకు పోవడాన్ని గుర్తించారు. మరి కొన్ని ప్రాంతాలలో రోడ్ల ప్రక్కన చెత్త ఉండడాన్ని గమనించారు. సిబ్బంది పర్యవేక్షణా లోపాన్ని గుర్తించిన కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. శానిటరీ సెక్రటరీ దడాల శ్రీను, మేస్త్రీ శివకుమార్‌కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణపై శానిటరీ సెక్రటరీ, ఇన్స్పెక్టర్, మేస్త్రీలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కోరారు. చెత్తను ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు మాత్రమే అందజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గుడాల కృష్ణ, హరి మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-కాకినాడ

దళిత సంఘాల నాయకులు గుడాల కృష్ణ మతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఎం నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, జి.బేబిరాణి, కె.వీరబాబు, సిహెచ్.అజయ్‌కుమార్, టి.రాజా, చైతన్య రెడ్డి, కె.సింహాచలం, గుడాల కృష్ణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గుడాల కష్ణ ఎస్ఎఫ్ఐ ప్రారంభ దశలో 1975లో కాకినాడ నగర నాయకులుగా పని చేశారని, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడి గా పని చేసారని తెలిపారు. రిటైర్ మెంట్ అనంతరం ఎస్సీ, ఎస్టీ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గా పని చేశారని, దళిత, ప్రజా సమస్యలపై చురుకుగా పాల్గొనేవారని నివాళులర్పించారు.



కృష్ణ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

బందన హరి మృతికి సిపిఎం సంతాపం

రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ బందనహరి మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఎం నాయకులు కెఎస్.శ్రీనివాస్, కె.వీరబాబు, సిహెచ్.అజయ్‌కుమార్, టి.రాజా, చైతన్య రెడ్డి హరి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజశేఖర్ మాట్లాడుతూ కాకినాడ సిటీలో మత్స్యకార వర్గానికి వెన్నుదన్నుగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి బందన హరి కృషి చేసారని చెప్పారు.

ఈ పంటను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -రౌతులపూడి

రైతులు తమ భూమిలో సాగు చేస్తున్న పంటలను ఈ-పంటలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఈశ్వరరావు శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ-పంట నమోదు ప్రక్రియ రైతులకు ఉపయోగకరమన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు తమ సాగు చేస్తున్న పంటలు వివరాలను రైతు భరోసా కేంద్రంలో ఉన్న సిబ్బందిని సంప్రదించాలని, సాగు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ-పంట నమోదు చేసుకోకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కు ఉండదని వెల్లడించారు.

20న పెద్దాపురంలో మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆర్య వైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సేవా సంఘం ప్రతినిధులు ఎం.శ్రీనివాస్, గ్రంధి గోపాల్, శ్రీరాం రమేష్ తెలిపారు. శ్రీలలితా ఎంటర్‌ప్రైజెస్, ఆర్యవైశ్యయువజన సేవా సంఘం, శ్రీ భార్గవ్ హాస్పిటల్, శ్రీ శ్రీనివాస హాస్పిటల్స్ సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో ఇఎన్‌టి, ఎముకలు, పిల్లలు, స్త్రీలు, ఊపిరితిత్తులు, గుండె విభాగాల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ భార్గవ్, డాక్టర్ తాళ్లూరి శేఖర్, డాక్టర్ దక్షిణామూర్తి, డాక్టర్ బిడి.ప్రసాద్, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ శివరాజ్, డాక్టర్ సర్వేశ్వర్, డాక్టర్ కొత్త హారిక వైద్య సేవలు అందిస్తారు.

జార్జిపేట సర్పంచ్ ఎన్నికల బరిలో ముగ్గురు అభ్యర్థులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం జార్జిపేట పంచాయతీ ఉపఎన్నికకు ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. రెడ్డి భాగ్యలక్ష్మి, గుత్తుల సత్యవేణి, కానూరి సూర్యావతి పోటీలో నిలిచారు. ఈ పంచాయతీ గతంలో జనరల్ ఒసి మహిళకు కేటాయించగా సర్పంచ్‌గా గెలుపొందిన కోల సత్యవేణి అనారోగ్యంగాతో మరణించారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికలు లేకుండా కానూరి సూర్యావతిని ఏకగ్రీవంగా నిలబెట్టాలని ప్రయత్నం చేశారు. అయితే టిడిపి, జనసేన పార్టీల నాయకులు రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను పోటీలోకి దింపారు. పోటీలో నిలిచిన ముగ్గురు అభ్యర్థుల భవితవ్యం శనివారం పోలింగ్ అనంతరం తేలనుంది.

కల్తీ మద్యాన్ని అరికట్టాలి

ప్రజాశక్తి -కరప

ఏరులై పారుతున్న కల్తీ మద్యాన్ని అరికట్టాలని జనసేన కాకినాడ రూరల్ ఇన్‌ఛార్జి పంతం నానాజీ అన్నారు. శుక్రవారం వేములవాడ గ్రామంలో పోలినాటి వారి పేట, పాలిక వారి కాలనీ, గణపతి కాలనీల్లో జనం కోసం పవన్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, బండారు మురళి, అప్పనపల్లి మహేష్ కృపానందం, శ్రీను, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పిఎసి సభ్యులు పంతం నానాజీ పాల్గొని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వేములవాడ గ్రామంలో కల్తీ మద్యం ఏరులై పారుతోందని మహిళలు తెలిపారు. దీన్ని అరికట్టకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని పంతం నానాజీ తెలిపారు. విద్యుత్ స్తంభాలు లేక చీకట్లోనే జీవిస్తున్నామని పలువురు నానాజీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగిరెడ్డి గంగాధర్, యాళ్ల పండు, నక్కా శ్రీనివాస్, ముద్రగడ రమేష్ పాల్గొన్నారు.

సఫాయి కర్మచారీల ఆర్థికాభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

సఫాయి కర్మచారీలు సామాజికంగా, ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు డాక్టర్ పిపి.వారా కోరారు. శుక్రవారం కలెక్టరేట్,లో జెసి ఎస్.ఇలక్కియ, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డివి.రమణమూర్తి, కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు తదితరులతో కలిసి ఆయన సమీక్షించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగరపంచాయతీలు, గ్రామ పంచాయతీల స్థాయిలో పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల పురోగతిని పరిశీలించారు. సాంఘిక సంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, కార్మిక, పోలీస్ తదితర శాఖల అధికారులతో పాటు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో చర్చించారు. అసమానతలు లేకుండా సఫాయి కార్మికులు అన్ని విధాలా ఎదిగేందుకు వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడంతో పాటు జీవన ప్రమాణాలు పెంచేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. దేశానికి, సమాజానికి పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను గుర్తించి వారికి సుస్థిర ఉపాధి, ఆరోగ్య భద్రత కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. రుణ సదుపాయాలతో పాటు పనిచేసే చోట భద్రత కల్పించేలా ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పనిముట్లు, రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డోకుబుర్ర భద్రం, డాక్టర్ మోకా పవన్ కుమార్, బండి వీరలింగేశ్వరరావు, గంగవంశం త్రినాథ్‌దేవ్, పిల్లి జ్యోతి పాల్గొన్నారు.

కార్మికుల గోడు వినని కమిషన్

సఫాయి కర్మచారీ జాతీయ కమిషన్ సమావేశంలో కార్మికుల గోడు పూర్తిగా వినలేదని సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు విమర్శించారు. సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం మాట్లాడుతూ అధికారుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులు జోక్యం చేసుకుంటూ అన్నీ రాసి ఇవ్వండి అంటూ ఆపేయడం సమంజసంగా లేదన్నారు. చాలా చోట్ల కనీస వేతనాలు అమలు కావడం లేదని, డిపిఒ సర్క్యులర్ ఇచ్చినా కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయడం లేదన్నారు. ఆదివారం కూడా సెలవు అమలు చేయడం లేదన్నారు. శానిటేషన్ వర్కర్స్‌కు హెల్త్ అలవెన్సు ఇవ్వడం లేదన్నారు. కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పన చాలా ఆలస్యం అవుతోందన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కమిషన్ సభ్యుడు వారా

తూతూ మంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వ సభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంతో సభ్యులు ఆగ్రహం వక్తం చేరశారు. శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి కొంతమంది నాయకులు, అధికారులు తూతూ మంత్రంగా వచ్చి 30 నిమిషాల్లో సమావేశాన్ని ముగించేసి వెళ్లిపోయారు. దీంతో ప్రజా సమస్యలు చర్చించే వీలు కలగలేదని పలువురు అంటున్నారు. వచ్చిన పలువురు అధికారులతో ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ సమావేశాన్ని ప్రారంభించారు. కొండేవరం సర్పంచ్ వేమగిరి చల్లాయ్యమ్మ చెక్ పవర్ రద్దుపై ఆమె కుమారుడు రాంబాబు, ఎంపిటిసి దుల్ల సత్తిబాబు సమావేశంలో మాట్లాడుతుండగా ఎంపిపి భర్త వారించారు. దళిత మహిళా సర్పంచ్‌పై కక్ష పూరిత రాజకీయాలు చేసి చెక్ పవర్ తొలగించారని రాంబాబు వాపోయారు.



సమావేశం నుంచి వెళ్లిపోతున్న ఎంపిపి కారే సుధ

సిఎం జగన్ రూట్ మ్యాప్ పరిశీలన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సిఎం వైఎస్.జగన్ పర్యటనకు సంబంధించి రూట్ మ్యాప్‌ను శుక్రవారం కలెక్టర్ కృతికా శుక్లా పోలీసుల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ నెలాఖరులో సిఎం జగన్ పర్యటనను పురస్కరించుకుని బహిరంగ సభ జరిగే ప్రదేశం, హెలిప్యాడ్ ప్రదేశం, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆమె పరిశీలించారు. తొలుత స్థానిక స్టేషన్ సెంటర్‌లో రింగు రోడుడ వద్ద పిఠాపురం, పెద్దాపురం వెళ్ళే రహదారులను కలెక్టరు పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణంలో ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చించారు. పర్యటన సమయంలో ఇబ్బందులకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఎస్‌పి లతా కుమారి, సిఐలు అబ్దుల్ నబీ, కె.దుర్గాప్రసాద్, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, పలు శాఖల అధికారులు ఉన్నారు.

ప్రత్యేక స్పందన వినతులపై దృష్టి

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక స్పందన కార్యక్రమానికి వచ్చిన వినతులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాల్లో ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసి ఇలక్కియ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

వ్యవసాయంపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గండేపల్లి

రైతులు వ్యవసాయంపై అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి అన్నారు. సింగరంపాలెంలో శుక్రవారం నిర్వహించిన పొలంబడిలో ఆయన పాల్గొన్నారు. రైతులను 5 గ్రూపులుగా విభజించి పొలం పరిసరాలు విశ్లేషణ చేయించారు. ఈ కార్యక్రమంలో విఎఎ ఉదయ్, సత్యనారాయణ, విహెచ్ఎ కనకయ్య, చిన్నితల్లి, వనిత, ఝాన్సీ పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో మహిళల రద్దీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పంచారామ క్షేత్రమైన సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజల సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సామూహిక వ్రత పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్ బాబు, ధర్మకర్తలు, ఆలయ కమిటీల నాయకులు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





ఆసుపత్రిని ప్రారంభిస్తున్న పరిమి బాబు

సకాలంలో వైద్యం అందించాలి

ప్రజాశక్తి-గండేపల్లి

నిరుపేదలకు సకాలంలో వైద్యం అందించే దిశగా పని చేయాలని వైసిపి నాయకులు పరిమి బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లేపల్లిలో ప్రాథమిక చికిత్సాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి వైద్య సాయం కావాల్సినా వెంటనే స్పందించి ప్రజలతో మమేకమై వైద్యం అందించే దిశగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు సుంకవల్లి రమేష్, సారంగబాబు, గొర్రెల శివ, కలిమి శివ పాల్గొన్నారు.

'సేవ్ ద పీపుల్' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పేదరికం చదువుకు అడ్డు కాకూడదని, ప్రతిభ గల పేద విద్యార్థులకు సేవ్ ది పీపుల్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. ఎంబిబిఎస్ విద్యార్థినికి సేవ్ ది పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.60 వేలు ఫీజు నిమిత్తం శుక్రవారం కలెక్టర్ ద్వారా చెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఏ రంగంలో ఉన్నా పిల్లలను చదివించాలని, చదువుతోనే ఎంతటి కష్టాన్ని అయినా జయించవచ్చని చెప్పారు. సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 33 మంది పేద విద్యార్థులను చదివించడం అభినందనీయమన్నారు. సమాజ హితాన్ని కోరే ఇలాంటి స్వచ్ఛంద సంస్థలకు సమాజంలో స్థిరపడిన వ్యక్తులు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. అనంతరం సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సుంకర సుధీర్ మాట్లాడుతూ విద్యార్థిని నవ్యశ్రీ సమస్యను వికాస పీడీ లచ్చారావు తమ దృష్టికి తెచ్చారన్నారు. విద్యార్థిని కుటుంబ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత సంస్థలో సభ్యుడు ప్రణీత్ సహకారంతో ఆమెకు రూ.60 వేల చెక్కును అందించామన్నారు. ఈ కార్యక్రమలో వికాస పీడీ లచ్చారావు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న కలెక్టర్

నేరాలు ఘోరాలు

విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన ప్రభుత్వ ఉపాధ్యాయునిపై కేసు

ప్రజాశక్తి-కొత్తపేట

విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎఎస్‌ఐ డి.శశాంక తెలిపారు. వాడపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ రాయుడు వెంకటసత్యనారాయణ 8వ తరగతి విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని గత నెల 17న హెచ్‌ఎం చంద్రశేఖరానికి విద్యార్థినులు తెలిపారు. దీనిపై సత్యనారాయణను వివరణ కోరగా ప్రవర్తన మార్చుకుంటానని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చాడు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో పడాల చారిటబుల్ ట్రస్ట్, కృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థినులు సత్యనారాయణ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. దీంతో వారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సంఘటనపై ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్‌ఐ తెలిపారు.

ఆర్‌టిసి బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని జి.మేడపాడు వద్ద ఆర్‌టిసి బస్సు, బైకు ఢీకొన్న ప్రమాదంలో బైకుపై ఉన్న సప్పా సీతారామ్‌కు తీవ్ర గాయాలవగా బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం రాజమండ్రి నుంచి కాకినాడ వెళుతున్న ఆర్‌టిసి బస్సు కెనాల్ రోడ్డుపైకి వేగంగా వచ్చి బైకును తప్పించేందుకు ఆర్‌టిసి డ్రైవర్ బస్సును కుడివైపుకు తిప్పగా గోదావరి కాలువ స్నానాల రేవులోనికి బస్సుకు దూసుకు పోయి మెట్లకు ఆనుకుని నిలిచిపోయింది. బస్సు టైర్‌కు పంచర్ అయి నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బైకుపై ఉన్న సీతారామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో సడన్ బ్రేక్ వేశారు. బస్సులో సుమారు 40 మంది ప్రయాణం చేస్తుండగా వారిలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు గోదావరి కాల్వలోకి దూసుకువెళ్ళి ఉంటే భారీ నష్టం జరిగి ఉండేంది. గాయపడ్డ సీతారామ్‌ను సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణికులను వేరే బస్సు ఎక్కించి పంపించారు.

పోలీసులకు చిక్కిన చైన్ స్నాచర్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మహిళ మెడలో బంగారు గొలుసు తెంచుకుని పారిపోతున్న చైన్ స్నాచర్‌ను వెంబడించి సామర్లకోట ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం సామర్లకోట సత్యనారాయణపురం ప్రాంతానికి చెందిన ఒక మహిళ రైల్వే స్టేషన్‌కు నడిచి వెళుతుండగా రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద అప్పటికే పొంచి ఉన్న దొంగ ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును తెంపుకొని పరారయ్యాడు. మహిళ బిగ్గరగా కేకలు పెట్టడంతో వంతెనపై ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు బైకుపై వెంటాడి నిందితుని పట్టుకున్నారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామానికి చెందిన వల్లి రాజేష్‌గా గుర్తించారు. అతడు పాత నేరస్తుడని ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు తెలిపారు.


ద్రాక్షారామ పోలీస్ స్టేషన్‌లో నేలపై జాతీయ పతాకాలు

నడిచే దారిలో పడేసిన జాతీయ పతాకాలు
నిబంధనలు పట్టించుకోని పోలీస్ స్టేషన్

ప్రజాశక్తి-రామచంద్రపురం

జాతీయ పతాకాన్ని ఎగురవేయడం వాటిని భద్రపరచడం వంటి నిబంధనలను పోలీసులే పట్టించుకోని వైనం ద్రాక్షారామలో వెలుగు చూసింది. వివరాలు ఇవి.. ఆగస్టు 15 సందర్భంగా అన్ని కార్యాలయాల్లోనూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అలంకరణకు ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను తీసి భద్రపరచవలసి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్కడపడితే అక్కడ జాతీయ పతాకలో పడవేయడం, కాలితో తొక్కడం వంటివి చేయరాదని నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ పోలీస్ స్టేషన్లో అందరం నడిచే కారిడార్ లో జాతీయ జెండాలు ఇస్తాను రీతిగా పాడవేశారు. స్టేషనుకు వచ్చే పలువురు వీటిని గమనించకుండా తొక్కుకుంటూ తిరుగుతున్నారు. కనీసం నిబంధనలను పాటించని ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ పరిస్థితులు చూసి పలువురు అంటున్నారు. చట్టాలను కాపాడాల్సిన పోలీసులు కనీసం జాతీయ జెండాలను పడవేసినా పట్టించుకోవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పోలీసుల నిబంధన పాటించకపోతే ఇక సామాన్యంగా పరిస్థితి ఏమిటిని పలువురు ప్రశ్నిస్తున్నారు.దీనిఐ ద్రాక్షారామ ఎస్ఐ బి.వినోద్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

'ప్రజల కోసం పని చేసేవాడే నాయకుడు'

ప్రజాశక్తి-మండపేట

అధికారమైనా ప్రతిపక్షమైన ప్రజల కోసమే పనిచేసేవాడే నాయకుడని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన రోడ్లు, టిడ్కో గృహాలు, కమ్యూనిటీ హాళ్ళు తదితర వాటిపై ప్రశ్నిస్తుంటే వాటికి సమాధానం చెప్పకుండా ఇసుక గురించే మాట్లాడుతున్నారని, మీ ప్రభుత్వంలోనే మీ అనుచరుడు అక్రమంగా ఇసుక తవ్వినందుకు జరిమానా విధిస్తే అతనినే మున్సిపల్ కో ఆప్షన్ సభ్యునిగా నియమించిన ఘనత మీదికాదా అని ప్రశ్నించారు. మండలంలోని కేశవరం, ద్వారపూడి, వేములపల్లిలలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేసి కాలువ గట్లకు రెండులారీలు వేసి మిగిలిన గ్రావెల్ ఎక్కడకు తరలించారో తనకు తెలుసని మైనింగ్, రెవెన్యూ అధికారుల సమక్షంలో అవినీతి నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు


పనులను పరిశీలిస్తున్న ఆర్ఎఒ

ఆయుష్ హాస్పిటల్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

యానాంలో నిర్మిస్తున్న ఆయుష్ హాస్పటల్‌ను పరిపాలన అధికారి మునిస్వామి శుక్రవారం పరిశీలించారు. గోపాల్ నగర్‌లో నిర్మిస్తున్న ఆయుష్ హాస్పటల్ని ప్రజా పనుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతం చేసి అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీర సెల్వం, జెఇలు యాళ్ల వీరాస్వామి, పిల్లి భాస్కరరావు, కాంట్రాక్టర్లు వి.భాస్కరరాజు, గొర్రెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు తగవు

ప్రజాశక్తి - యానాం

యానాంలో కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకంటానని మందపాటి భైరవమూర్తి హెచ్చరించారు. తనపై భూ కబ్జా ఆరోపణలు చేస్తున్నారని అవి నిజం కాదని భైరవమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తాను 32 ఎకరాల భూమిని కబ్జా చేయలేదని కేవలం అక్కడ ఉన్నది 4 ఎకరాల 92 సెంట్లు మాత్రం ఉన్నదని అది కూడా న్యాయంగా కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. కానీ కొంతమంది సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ బురద జల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎల్‌డిసికి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎల్‌డిసి, స్టోర్ కీపర్ ఉద్యోగాలకు ఈ నెల 27న నిర్వహించనున్న రాతపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని డిపిఆర్‌ఒ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

పారిశుధ్య నిర్వహణపై అవగాహన

కరప : కరప గ్రామంలో వివిధ కాలనీల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడేపై ప్రజలకు అవగాహన కల్పించరాఉ. ఎంపిహెచ్‌ఒలు, హెచ్‌విలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల వైద్యాధికారి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కాలనీల్లో ఉన్న డ్రైనేజీలలో దోమలు వ్యాప్తి చెందకుండా మందులు పిచికారీ చేయడం, నాప్తలిన్ పిల్స్ వేయడం, ఇంటి ఆవరణలో ఉన్న చెత్తాచెదారం తొలగించి, కొబ్బరి బొండాలు, టైర్లు, రుబ్బురోలు నిలవ నీరు ఉండే ప్రదేశాలు లేకుండా, శుభ్రపరుచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ముగిసిన సత్య విదియ వేడుకలు

అన్నవరం : అన్నవరం దేవస్థానంలో సత్యవిదియ వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. స్వామివారి ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనివేటి మండలంలో స్వామివారి సోమవారం ఉత్సవ ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేశారు దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్, చైర్మన్ ఐవి.రోహిత్ పాలకమండలి సభ్యుల సమక్షంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కళాక్షేత్రం నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రూ.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రాగిరెడ్డి వెంకట జయరామ్ కుమార్ కళాక్షేత్ర పనులను వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ఆదేశించారు. శుక్రవారం ఆయన కళాక్షేత్ర నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాన్ని పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న కాంట్రాక్టర్, స్మార్ట్ సిటీ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ చివరి నాటికల్లా అన్ని పనులు పూర్తి చేసుకుని, వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కన్‌స్ట్రక్షన్ మేనేజర్ కామేష్, శ్రీ సూర్యరామ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధులు ఉన్నారు.

కన్వర్టబుల్ స్టేడియం పనుల పరిశీలన

స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన కన్వర్టబుల్ స్టేడియం నిర్మాణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్‌జనాగ నరసింహారావు పరిశీలించారు. రూ.8.20 కోట్ల వ్యయంతో సురేష్ నగర్‌లో దీనిని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1200 సీట్ల సామర్థ్యంతో ఈ కన్వర్టబుల్ స్టేడియం నిర్మాణం జరుగుతోందన్నారు. బాస్కెట్‌బాల్, వాలీబాల్, త్రోబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించేందుకు వీలుగా స్టేడియం నిర్మాణం జరుగుతోందన్నారు. పనులను మరింత వేగవంతం చేసి త్వరలో వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.

మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఫుడ్ సేఫ్టీ లైసన్స్ మంజూరు చేస్తామని అధికమొత్తంలో సొమ్ములు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ బి.శ్రీనివాసు కోరారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో కొంతమంది అధికారులుగా, ఏజెంట్లుగా చలామణి అవుతూ వ్యాపారస్తుల నుంచి పెద్ద మొత్తంలో సొమ్ములు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. పెద్దాపురం పట్టణానికి చెందిన సానాబత్తుల దుర్గాప్రసాద్, ఫుడ్ సేఫ్టీ లైసన్సులు ఇప్పిస్తానని వ్యాపారుల నుంచి రూ.వేలు కాజేసినట్టు తమ విచారణలో తేలిందన్నారు. అతడిపై పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. వ్యాపారస్తులు తమకు కావలసిన అనుమతి పత్రాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని, మోసగాళ్ల మాయలో పడవద్దని సూచించారు. ఏదైనా వివరాలకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కెవి.సుబ్బారావు, సెల్ నెంబర్ 9494297564, ఫుడ్ కంట్రోలర్ 99896 88699 నెంబర్లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

జార్జిపేట సర్పంచ్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు

ప్రజాశక్తి- తాళ్లరేవు

జార్జిపేట పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు ఎంపిడిఒ ఎం.అనుపమ తెలిపారు. పంచాయతీలో 1,769 మంది పురుష ఓటర్లు, 1,725 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పంచాయతీ పరిధిలో 14 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక పోలింగ్ అధికారి(పిఒ) అసిస్టెంట్ పోలింగ్ అధికారి(ఎపిఒ) ఇతర పోలింగ్ అధికారులు (ఒపిఒ) ఉంటారని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సుమారు 80 మంది సిబ్బందితోపాటు 84 మంది పోలీసులను ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోరంగి ఎస్ఐ. పిశ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. జార్జిపేట పంచాయతీ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా విద్యాసాగర్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వరలక్ష్మి వ్యవహరించనున్నారు.

వైద్యురాలి అనుచిత వ్యాఖ్యలతో ఆశాల ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు



ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

తాళ్లరేవు సిహెచ్‌సి పిల్లల వైద్యురాలు స్నేహలత ఆశ వర్కర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని సిహెచ్‌సి వద్ద శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడారు. జూలై 27న తాళ్ళరేవు సిహెచ్‌సిలో జరిగిన ఒక సమావేశంలో పిల్లల వైద్యురాలు స్నేహలత ఆశ వర్కర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. దీనిపై సిహెచ్‌సి సూపరింటెండెంట్ పి.శిరీషకు జూలై 31న ఫిర్యాదు చేశామని తెలిపారు. మూడు రోజుల క్రితం ధర్నా చేస్తున్నట్లు నోటీసు ఇచ్చినా ఎటువంటి సమాధానం రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు సుమారు గంటసేపు మెయిన్ రోడ్డుపై ధర్నా చేశారు. వైద్యురాలు స్నేహలత బయటికి వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు డిమాండ్ చేశారు. దీంతో సూపరింటెండెంట్ పి.శిరీషతో కలిసి వైద్యురాలు స్నేహలత వారితో చర్చించారు. ఆశ వర్కర్లకు క్షమాపణ తెలపడంతో వారు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, తాళ్లరేవు మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, సిహెచ్‌సి డైరెక్టర్ అద్దంకి లక్ష్మీనారాయణ, పొన్నాడ భైరవమూర్తి, గంజా సూరిబాబు, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, అనంతలక్ష్మి, జయ పుష్ప, భవాని, కళావతి, యు.అనంతలక్ష్మి, శారదా దేవి, జి.శ్రీదేవి పాల్గొన్నారు.

జిల్లాలో 91 శాతం ఓటరు జాబితా సవరణ పూర్తి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణలో భాగంగా 1,641 పోలింగ్ కేంద్రాల్లో ఇంటింటి సర్వే ఇప్పటి వరకు 91 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపా రు. శుక్రవారం అమరావతి నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ అంశాల పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 1,641 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల జనాభా నిష్పత్తి 739 నమోదైందన్నారు. ఇప్పటివరకు ఇంటింటి సర్వేలో భాగంగా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 86.45 శాతం, ముమ్మిడివరంలో 92.10 శాతం, అమలాపురంలో 96.58 శాతం, రాజోలు 96.82 శాతం, పి గన్నవరం లో 86.08 శాతం, కొత్తపేటలో 87.55 శాతం, మండపేట అసెంబ్లీ నియోజ క వర్గంలో 92.38 శాతం మేర ఇంటింటి సర్వే పూర్తికాబడిందన్నారు. బిఎల్ఒ యాప్ లో 66 శాతం ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తయిం దని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల నమోదు అధికారులైన డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎస్.సుధా సాగర్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి జివి.సత్యవాణి, కొత్తపేట తహశీల్దార్ జిడి.కిషోర్ బాబు, సెక్షన్ సూపరింటెండెంట్ రమణకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

ఇవిఎం, వివిప్యాట్ల గొడౌన్ తనిఖీ

స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు గొడౌన్‌లో ఉన్న ఇవిఎం, వివిప్యాట్లను శుక్రవారం రెవెన్యూ, ఎన్నికల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తనిఖీ చేశారు. ముందుగా గొడౌన్‌కు వేసిన తాళం సీలును పరిశీలించారు. అనంతరం గొడౌన్‌లో భద్రపరిచిన ఇవిఎంలు, వివి ప్యాట్లను ఆయన పరిశీలించారు. అదేవిధంగా సిసి కెమెరాలను పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను భద్రతా చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రతకు చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-ఆలమూరు

రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు తెలిపారు. పెద్దపళ్ళలో ఆయన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నమోదులో ఉత్పన్నమయ్యే సమస్యలను అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇ పంట నమోదుకు రైతుల పొలం పాస్ బుక్, ఆధార్, ఫోన్ నెంబర్, ఏ పంట సాగు చేస్తున్నారనేది ఆయా గ్రామాల్లో ఆర్‌బికెలో సంప్రదించాలన్నారు. అలాగే కౌలు రైతులయితే భూ యజమాని అనుమతితో కూడిన సిసిఆర్‌సి కార్డుతో ఆర్‌బికెలో సంప్రదించాలన్నారు. పంట నమోదు చేసుకోని రైతులకు పంట నష్టపరిహారం, ధాన్యం అమ్మకాలకు కనీస మద్దతు ధరచ పథకాలు వర్తించవని అన్నారు. కార్యక్రమంలో ఆలమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ లావణ్య, పలువురు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో చేసిన సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


తహశీల్దార్ వెంకటేశ్వరి ని సత్కరిస్తున్న దృశ్యం

విధి నిర్వహణలో ఉద్యోగులు చేసిన సేవలు గుర్తింపునిస్తాయని డాక్టర్ వైఎస్ఆర్ హార్టీకల్చర్ యూనివర్శిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు అన్నారు. జగనన్న సురక్ష, వరదల సమయంలో చేసిన సేవలకు గుర్తింపుగా తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి కి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వరిని జిన్నూరి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజాకుమారిలు దుశ్శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహశీల్దార్ వెంకటేశ్వరరి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు, ఎఎస్ఒ, గుర్లింక సద్గురుప్రసాద్, విఆర్ఒ, సూర్యకుమారి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో లక్ష్మణరావు చేరిక

కాకినాడ కార్పొరేషన్ : టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో నున్న లక్ష్మణరావు (దొరబాబు) పార్టీలో చేరారు. శుక్రవారం ఉదయం కాకినాడలోని టిడిపి జిల్లా కార్యాలయం నుంచి దొరబాబు తన అనుచరులతో అమలాపురం తరలి వెళ్లారు. అక్కడ చంద్రబాబు నిర్వహిస్తున్న సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపైన ఉన్న చంద్రబాబుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం దొరబాబును చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. దొరబాబు గతంలో టిడిపి కాకినాడ నగర అధ్యక్షునిగా పని చేశారు.